# బీఆర్ఎస్‌లోకి రమాదేవి

- గులాబీ కండువా కప్పుకున్న బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు
- హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక
- నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లిన శ్రేణులు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న రమాదేవి, శ్రేణులు

భైంసా, అక్టోబర్ 30: బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో సోమవారం ఆమె గులాబీ కండువా కప్పుకున్నారు. తన అనుచరగణంతో సుమారు 170 వాహనాల్లో 2 వేల మంది కార్యకర్తలతో ముథోల్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేండ్ల పాటు బీజేపీని నమ్ముకొని పనిస్తే తనకు పార్టీ అన్యాయం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చేరిన నేతలకు ప్రాధాన్యమిచ్చిందన్నారు. కుభీర్, తానూర్, బాసర, లోకేశ్వరం పార్టీ అధ్యక్షులు సుధామ్ రాథోడ్, విష్ణువర్ధన్ రెడ్డి, లస్మా రెడ్డి, గంగాధర్, భైంసా పట్టణ కమిటీ కార్యదర్శులు లక్ష్మణ్, ఎస్సీమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సతీశ్, ఓబీసీ మోర్చా ప్రతినిధి సంపత్ పటేల్, బీజేవైఎం ప్రతినిధి అక్షయ్ పటేల్, తదితరులున్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ అన్నారు. ఈ సందర్భంగా రమాదేవితో కలిసి ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. రమాదేవి బీఆర్ఎస్‌లోకి రావడంతో ముథోల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.



ఆయుధాలను వాడే విధానాన్ని వివరిస్తున్న డీఎస్పీ పోతారంశ్రీనివాస్

# హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్ హౌస్

ఎదులాపురం, అక్టోబర్ 30: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వర్టికల్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్ నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాలు, వాటి మందు గుండు సామగ్రి, దేశ విదేశాలకు చెందిన అత్యాధునిక ఆయుధాలు, బాంబులు వాటి పనితీరు, తయారు చేసిన ఏడాది,త దితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వీఐపీ ప్రయాణించే దారి, హెలికాప్టర్ నిలిపే ప్రదేశం, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్, డిటెక్టర్, డోర్ ఫ్రైమ్ మెటర్ డిటెక్టర్స్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్స్ లాంటి పరికరాల పనితీరు, ఉపయోగించే విధానాన్ని అవగాహన కల్పించారు. అనంతరం డాగ్ స్క్వాడ్ నిర్వర్తించే విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు నవీన్ కుమార్ ,టి.మురళి, అశోక్, ఆర్ఐ సిబ్బంది ఉన్నారు.



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ ప్రవీణ్ కుమార్

# సామాన్య ప్రజలకు అండగా ఉండాలి

- నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 30 : సామాన్య ప్రజలకు పోలీసులు అండగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా పిర్యాదుల విభాగంలో జిల్లా ప్రజల నుండి ఎస్పీ అర్జీలను స్వీకరించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన పోలీస్ వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి పోలీసుల గౌరవం మరింత పెంచే విదంగా చూడాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘూతం కలిగించే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.పోలీస్ సహాయం కావాలనుకునే వారు పోలీస్ స్టేషన్‌లో నిర్బయంగా దరఖాస్తు చేయాలని అన్నారు.జిల్లాలో అనుమానాస్పద వ్యక్తులు కనబడితే, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని తమ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు 8712659599 నంబర్‌కి ఫోన్ చేయాలని అన్నారు.

### హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

భైంసా, అక్టోబర్, 30: భైంసాలో ఈనెల 3వ తేదిన నిర్వహించే ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభ ఏర్పాట్లను సోమవారం ఎస్పీ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈయన వెంట పట్టణ సీఐ ఎల్. శీను, పోలీసు సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు మురళిగౌడ్, జేకే పటేల్, సంజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓటరుగా నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్ టౌన్, అక్టోబర్ 30: జిల్లాలో అర్హులందరూ ఓటరుగా పేరు నమోదు చేసుకునేందుకు మంగళవారమే తుది గడువని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లాలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ అవకాశం ఉందన్నారు. ఫాం నంబర్ 6ను పూర్తి చేసి ఆధార్ కార్డు, ఫొటోతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు చివరి అవకాశమని తెలిపారు. అదే విధంగా పోలింగ్ బూత్‌ల మార్పిడి కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం కల్పిస్తామన్నారు.ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భైంసాలో పోలీసుల కవాతు

భైంసా, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజల భద్రతే లక్ష్యంగా పట్టణంలో పోలీసులు సోమవారం రూట్‌మ్యాప్ దిశలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిం చారు. వీరి వెంట ఎస్ఐ గౌస్, తదితరులు ఉన్నారు.



భైంసాలో కవాతు చేస్తున్న బలగాలు

# ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- వీసీలో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేశ్ వ్యాస్
- పాల్గొన్న కలెక్టర్లు, ఇతర అధికారులు



వీసీలో పాల్గొన్న ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ, అదనపు కలెక్టర్, పీవో



వీసీలో పాల్గొన్న నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ, అదనపు కలెక్టర్

ఎదులాపురం/ నిర్మల్‌టౌన్, అక్టోబర్ 30: జిల్లాల్లో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారు లు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నా రు. సోమవారం ఎన్నికల నిర్వహణ, సన్నద్ధతపై ఆయన న్యూ ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నా రు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ, రిటర్నింగ్ అధికారులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన పాటించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కే టాయించే సమయంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలన్నారు. అభ్యర్థుల సమక్షంలో ఈవీ ఎం యంత్రాల రెండో ర్యాండమైజేషన్ చేపట్టాల ని అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాం డమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు. సీ-విజల్ యాప్‌లో వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నా రు. ఎన్నికల నోటిఫికేషన్ 3న ప్రారంభమవుతుందని 10వ రకు నామినేషన్ల స్వీకరణ గడువు ఉంటుందని తెలిపారు. అన్ని రిటర్నింగ్ కార్యాయలయాల్లో సిబ్బంది ఎన్నికల నియమావళికి అనుగుణంగా పని చేయాలని, సమయపాలన పాటించాలని అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదిలాబాద్ జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఐటీడీ ఏ పీవో చాహత్ బాజ్‌పాయ్, అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, శ్యామలాదేవి ఉన్నారు. నిర్మల్ జిల్లా నుంచి కలెక్టర్ ఆశిష్ సం గ్వాన్, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

### నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు: ఆశిష్ సంగ్వాన్, నిర్మల్ కలెక్టర్

జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత ఎన్నికల కమిషన్ అన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీల రాజకీయ ప్రచారం ఇతర అంశాలపై ఎన్నికల కోడ్ నిబంధనను పాటించాలని కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ఫొటోలు, వీడియోలు అప్‌లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రత్యేక టీం పని చేస్తోందని తెలిపారు. అన్‌రాయిడ్ ఫోన్లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పౌరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

కడెం,అక్టోబర్ 30: కడెం మండలం కొండుకూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు పీ సు లచ్చిరెడ్డి, కళ్లెం రాజారెడ్డి, ఎండీ అ ష్రఫ్ అలీ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ వారికి కండువా కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పాలన చూసి నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జొన్న చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు నల్ల జీవన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, కొండుకూర్ సర్పంచ్ గొ ల్ల వేణుగోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కళ్లెం తిరుపతిరెడ్డి, సతీశ్ రెడ్డి, సీనియర్ నాయకులు ముబారక్ బిన్ మహ్మద్, గౌసొద్దీన్ చోటు, ఎండీ హసీబ్, పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో కచేరుతున్న యువకులతో ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్